ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

ప్రశ్నించే గొంతుకగా పోరాటాలు చేస్తాం

- కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలు
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

గోదావరిఖని, ఏప్రిల్ 26:ప్రజల తరపున ప్రశ్నించే గొంతుకగా పోరాటాలు చేస్తామని, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ గెలుపు లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కార్పొరేషన్ 40, 41 డివిజన్లలో శుక్రవారం ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. తెలంగాణ ప్రభుత్వ హయాంలో ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసి రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల పేరుతో సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. దేవుళ్ల మీద ఒట్టు వేసి పథకాలను వాయిదాలు వేయడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో ప్రజలకు ఇబ్బందులు మొదలయ్యాయనీ, ప్రజల పక్షాన నిలబడి పోరాడేందుకు ఈ ఎన్నికల్లో కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలని కోరారు. ఇప్పటికే రైతు బంధు, రైతు రుణమాఫీ చేయకుండా రైతులను ఆగం పట్టిస్తుందన్నారు. మళ్లీ కేసీఆర్ వల్లనే తెలంగాణ రాష్ట్రం బాగు పడుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మూగ జీవాల దాహం తీర్చేలా...

కోల్‌సిటీ, ఏప్రిల్ 26: కొద్ది రోజులుగా అగ్నిగుండంగా మారుతున్న రామగుండం... ఎండ తీవ్రతకు ప్రజలే ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. దూపకు మూగ జీవాలు, పక్షులు ఎలా తట్టుకుంటున్నాయో అని ఆలోచన వచ్చిందే తడవుగా... రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ ఆలోచనను ఆచరణలో పెట్టారు. శుక్రవారం నగర పాలక సంస్థ పరిధిలో నీటి తొట్లను ఏర్పాటు చేశారు. పశువులు, పక్షులు ఇక మీదట దూపకు ఇబ్బంది పడకూడదని వీటిని నగరంలోని పలు చోట్ల ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది సహకారంతో పశువులు ఎక్కువగా తిరుగాడే ప్రాంతాలను గుర్తించామని, ఆయా ప్రాంతాలలో దశలవారీగా నీటి తొట్లను ఏర్పాటు చేస్తామని తెలిపారు. నగర పాలక సంస్థ ట్యాంకర్ల ద్వారా ఈ నీటి తొట్లను నింపుతున్నప్పటికీ, స్థానికులు కూడా మానవతా దృక్పథంతో ఈ మంచి పనిలో భాగస్వామ్యమై నీటి తొట్లలో నిరంతరం నీళ్లు ఉండేలా చూడాలని కోరారు. ఎస్ఈ చిన్నారావు, డీఈఈ జమీల్, ఏఈ తేజస్విని పాల్గొన్నారు.

తొట్టిలో నీటిని నింపుతున్న కమిషనర్

సేవలను సద్వినియోగం చేసుకోవాలి

సుల్తానాబాద్ రూరల్,ఏప్రిల్ 26:ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సహకార అధికారి శ్రీమాల అన్నారు. మండలంలోని చిన్నకల్వల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో దేవునిపల్లిలో కన్స్యూమర్ నుంచి రిటైల్ అవుట్‌లెట్ పెట్రోల్ పంపును పునఃప్రారంభోత్సవానికి జిల్లా సహకార అధికారి శ్రీమాల, కేడీసీసీ బ్యాంక్ సీఈవో సత్యనారాయణరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రైతులు, ప్రజలకు నాణ్యమైన డీజిల్, పెట్రోల్ అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్ శశిధర్‌రావు, సూపర్ వైజర్ సాగర్‌రెడ్డి, కేడీసీసీ బ్యాంక్ అధికారులు హనుమంతరావు, పిడిసి సెల్ అధికారి సత్యనారాయణ రావు, ఇండియన్ ఐవోసీ సేల్స్ మేనేజర్ ఆకాష్, పెద్దపల్లి కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ నితిన్, వెంకటేశ్వర్లుతో పాటు సీఈవో వల్లకొండ రమేశ్, సంతోష్‌లతో పాటు తదితరులు ఉన్నారు.

బంక్‌ను ప్రారంభిస్తున్న అధికారులు

రామగుండం కళాశాల ఉపాధ్యాయుడికి డాక్టరేట్

జ్యోతినగర్, ఏప్రిల్ 26: రామగుండంలోని జూనియర్ కళాశాల తెలుగు ఉపాధ్యాయుడు నామాల రామకృష్ణ చేసి న పరిశోధనకు వరంగల్ కాకతీయ యూని వర్సిటీ నుంచి డాక్టరేట్ లభించింది. వరంగల్ జిల్లా పద్మకవులలో అల్లూరి రాజేశ్వర కవి జీవితం, సాహిత్యం–ప్రత్యేక అధ్యయనం అనే పరిశోధనపై ప్రొఫెసర్ కొంక యాదగిరి పర్యవేక్షణలో రామకృష్ణ పరిశోధన చేసి సిద్ధాంత గ్రంధాన్ని సమర్పించడంతో ఇటీవల కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రకటించింది. హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలం పెంచికల్‌పేటకు చెందిన రామకృష్ణ వృత్తిరీత్యా రామగుండంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోతెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. రామకృష్ణను ప్రిన్సిపాల్ మదార్‌గౌడ్, తోటి ఉపాధ్యాయులు అభినందించారు.

పూరి గుడిసె దగ్ధం

కమాన్‌పూర్, ఏప్రిల్ 26: మండల కేంద్రంలో శుక్రవారం అగ్ని ప్రమాదం సం టభవించి పూరిగుడిసె దగ్ధమైంది. బాపూజీ నగర్‌లో కామెర లక్ష్మయ్యకు చెందిన పూరిగుడిసె విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైనట్లు తెలుస్తోంది. ఒక్కసారిగా గుడిసెలో మంటలు లేవడంతో లక్ష్మయ్య భయంతో అరవడంతో చుట్టు ప్రక్కల వారు వచ్చి మంటలను ఆర్పే ప్రయత్నం చేసినా సరైన సమయంలో నీరు అందక మంటలు వ్యాపించాయి. రూ.2వేల నగదు, నిత్యావసరాలు, బట్టలు పూర్తిగా దగ్ధమయ్యాయి. సంఘటన స్థలాన్ని తహసీల్దార్ అరీఫొద్దిన్ పరిశీలించారు. ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఫైరింజన్ వచ్చి మంటలు ఆర్పివేశారు. గిర్దావర్ సముదాని పంచనామా చేశారు. లక్ష్మయ్యకు పరిహారం అందజేసి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

జవాబు ప్రకటన

తేది: 26-4-2024

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా, K.V.L.N. Hari Babu and B. Anjaneyulu, Advocates, మంథని గారలు ఇచ్చిన నమస్తే తెలంగాణ పేపర్‌లోని తేది. 23-4-2024 నాడు బహిరంగ ప్రకటనకు నా క్లయింట్ అయిన గంధం సత్యనారాయణ మరియు అతని అనుచరులు తరపున తెలియచేయు జవాబు ప్రకటన ఏమనగా, పెద్దపల్లి జిల్లా, రామగిరి మండలము, పన్నూరు గ్రామములోని సర్వే నెం. 9/ఎ లోని ఎ. 0.30 గుంటల భూమికి కుంట కొమురయ్య, తండ్రి: బాలయ్య, కుంట లక్ష్మిరాజం, తండ్రి: కీ.శే. బాలయ్య మరియు వారి వారసులు అయిన కుంట లక్ష్మి, కుంట కుమార్, కుంట సంపత్, అరుణ, సుమలత గారలకు పై భూమిపైన ఎటువంటి హక్కులు లేవు. పై భూమిపై నా క్లయింట్ అయిన గంధం సత్యనారాయణకు వ్యతిరేకంగా గౌరవ సీనియర్ సివిల్ జడ్జి, మంథని యందు ఓ.యస్ నెం. 16/2010 పై వారు వారి వకీలు ద్వారా సివిల్ దావా వేసినారు, కాని ఇట్టి సివిల్ దావా నా క్లయింట్ అగు గంధం సత్యనారాయణకు అనుకూలంగా తీర్పు ఇస్తూ, అట్టి పై దావాను డిస్మిస్ చేయడం జరిగింది.

కాబట్టి పైన చెప్పినటువంటి భూమిపై అనగా, పెద్దపల్లి జిల్లా, రామగిరి మండలము, పన్నూరు గ్రామములోని సర్వే నెం. 9/ఎ లోని ఎ. 0.30 గుంటల భూమిపై నా క్లయింట్ అగు గంధం సత్యనారాయణకు మాత్రమే హక్కులు కలవు. కుంట కొమురయ్య, కుంట లక్ష్మిరాజం, కుంట లక్ష్మి, కుంట కుమార్, కుంట సంపత్, అరుణ, సుమలత గారలకు ఎటువంటి హక్కులు లేవు. కావున పై భూమిని ఇతరులకు అమ్ముటకు నా క్లయింట్ అగు గంధం సత్యనారాయణకు సర్వహక్కులు కలవు. పై వ్యక్తులు వేసిన అదనపు జిల్లా కోర్టు, గోదావరిఖని యందు వేసిన Un Registered I.A. No. 431/2019 కు ఎటువంటి వాస్తవికత లేదు మరియు క్రయ విక్రయ జరుపరాదని ఎటువంటి స్టే ఉత్తర్వు లేనందున, ఇచ్చిన బహిరంగ ప్రకటన చెల్లనేరదని తెలియచేయనైనది.

ఇట్లు: సం/- **రాజు నూనవత్,** న్యాయవాది
ఇ.నెం. 8-1-553, వినాయకనగర్, కట్టరాంపూర్, కరీంనగర్. సెల్: 9573959595

పోలింగ్ సిబ్బంది రెండో దశ ర్యాండమైజేషన్

మాట్లాడుతున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

- పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల ఆర్వో ముజామ్మిల్ ఖాన్

పెద్దపల్లి, ఏప్రిల్26: జిల్లాలో జరిగే పార్లమెం ఎన్నికల నిర్వహణకు పోలింగ్ సిబ్బంది రెండో దశ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ఎన్నికల సాధారణ పరిశీలకుడు రావిష్ గుప్తా, అదనపు కలెక్టర్లు జే అరుణశ్రీ, జీవీ శ్యామ్ ప్రసాద్‌లాల్‌తో కలిసి పోలింగ్ సిబ్బంది రెండో దశ ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మపురి అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ధర్మారం మండలంలోని 53 పోలింగ్ కేంద్రాల సిబ్బందిని ఇక్కడి నుంచి కేటాయించామని తెలిపారు. జిల్లాలో 763 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. వీటికి ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారి, ఓపీవోలను కేటాయించనున్నట్లు తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం 20 శాతం అదనంగా సిబ్బంది కేటాయింపు ప్రక్రియ చేపట్టామని వెల్లడించారు. పెద్దపల్లి అసెంబ్లీ పరిధిలోని 290 పోలింగ్ కేంద్రాలకు 342 పోలింగ్ బృందాలు, రామగుండం అసెంబ్లీ పరిధిలోని 260 పోలింగ్ కేంద్రాలకు 306, మంథని అసెంబ్లీ పరిధిలోని 160 పోలింగ్ కేంద్రాలకు 188, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధి ధర్మారం మండలంలోని 53 పోలింగ్ కేంద్రాలకు 62 మంది పోలింగ్ బృందాలను పారదర్శకంగా ఎన్ఐసీ సాఫ్ట్‌వేర్ వినియోగిస్తూ ఆన్‌లైన్‌లో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేశామని వెల్లడించారు. కార్యక్రమంలో పెద్దపల్లి, మంథని ఆర్డీవోలు బీ గంగయ్య, హనుమా నాయక్ , మ్యాన్ పవర్ మేనేజ్‌మెంట్ నోడల్ ఆఫీసర్, డీఈవో మాధవి, ఎన్ఐసీ ఉపసంచాలకులు అనిల్, సిబ్బంది అజీమ్, ఈడీఎం కవిత పాల్గొన్నారు.

పొలాల్లోనే వడ్ల కుప్పలు

- కమ్ముకొస్తున్న కారుమబ్బులు..
- ఆందోళనలో రైతులు

కల్లంలో ఉన్న వడ్ల కుప్పలు

పెద్దపల్లిరూరల్, ఏప్రిల్26: మండలంలో ఈ ఏడు పెద్ద ఎత్తున వరిని సాగు చేశారు. పెద్దపల్లి మండలంలోని అని గ్రామాల్లో కలిపి మొత్తం 27,793.23 ఎకరాల్లో యాసంగిలో వరి సాగు అయ్యింది. పెద్దపల్లి, అప్పన్నపేట ప్రాథమిక సహకార సంఘాలతోపాటు ఐకేపి ద్వారా గతంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. అయితే ఈ సంవత్సరం కూడా అదే మాదిరిగా వల్ల కొనుగోళ్లు చేపడుతారని అంతా భావించారు. మండలంలో ధాన్యం పొలాల వద్దనే కుప్పలుగా పోసిన రైతులు ఆర బెడుతున్నారు. అప్పన్నపేట సింగిల్ విండో పరిధిలో 17 కొనుగోలు కేంద్రాలను నడిపిస్తుండగా ఈ ఏడాదిలో రంగాపూర్ బందంపల్లి, దేవునిపల్లి గ్రామాల్లో పంటలు చేతికి రాలేదనే కారణంతో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాలేదు. పెద్దపల్లి సింగిల్ విండో పరిధిలో 17 కొనుగోలు కేంద్రాలకు గాను పెద్దకల్వల మినహా అన్ని కేంద్రాలను ప్రారంభించినట్లు అధికారులు చెబుతున్నప్పటికీ కొనుగోళ్లు మాత్రం అనుకున్న స్థాయిలో జరుగడంలేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికే అక్కడక్కడ అకాల వానలతో నష్టపోయిన రైతులు, ప్రస్తుతం సకాలంలో కొనుగోళ్లు ప్రారంభం కాక పోవడంతో కమ్ముకొస్తున్న కారుమబ్బులను చూసినప్పుడల్లా ఆందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ధాన్యం ఎప్పటికప్పుడు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకుని అన్నదాతను ఆదుకుని కాపాడాలని కోరుతున్నారు.

'నమస్తే' ఎఫెక్ట్

నీటి సరఫరాను పరిశీలిస్తున్న అధికారులు

పారుపల్లిలో అధికారుల పర్యటన

ముత్తారం, ఏప్రిల్ 26: పారుపల్లిలో నీటి ఎద్దడిపై నమస్తే తెలంగాణలో 'తాగు నీరందించండి మహాప్రభో' అనే శీర్షికన శుక్రవారం ప్రచురిత మైన కథనానికి అధికారులు ఎట్టకేలకు స్పందించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాస్, డీఈ రాజ్‌కుమార్, ఏఈ ప్రణవ్, ఎంపీడీవో లలిత, ఎంపీవో వేణుమాధవ్ గ్రామాన్ని సందర్శించారు. కాలిన పైపుల స్థానంలో కొత్తవి బిగించి ఎస్సీ, ఎస్టీ కాలనీలకు నీటి సరఫరా పునరుద్ధరించారు. తమ నీటి సమస్యను నమస్తేలో ప్రచురించి తమ నీటి సమస్యను పరిష్కరించినందుకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ కార్యదర్శి సంతోష్ పాల్గొన్నారు.

కళ తప్పుతున్న జంక్షన్లు..

గోదావరిఖని తిలక్‌నగర్‌లోని జంక్షన్ వద్ద రాత్రివేళలో సంచరిస్తున్న పశువులు

కోల్‌సిటీ, ఏప్రిల్ 26ః నగరంకు కొత్త అందాలను తీసుకవచ్చేలా గత ప్రభుత్వ హయాంలో అప్పటి శాసన సభ్యులు కోరుకంటి చందర్ ప్రత్యేక చొరవతో పట్టణ ప్రగతి నిధులతో నిర్మించిన జంక్షన్లు కళ తప్పుతున్నాయి. గోదావరిఖని ఫైవింక్లయిన్ చౌరస్తాలో రూ.40లక్షలతో సింగరేణి భూగర్భ గనుల్లో కార్మికుల పనితనంకు అద్దం పడుతూ అందరినీ ఆలోచింపచేసేలా నిర్మించిన జంక్షన్ ఇప్పుడు మసక బారుతోంది. నిత్యం వాహనాల రాకపోకలతో దుమ్ము, ధూళితో ఆ జంక్షన్ పూర్తిగా కళ తప్పుతుండటంను చూసి శుక్రవారం సాయంత్రం డివిజన్ కార్పొరేటర్ బొడ్డు రజిత రవీందర్ ఆవేదన వ్యక్తం చేశారు. జంక్షన్ నిర్మించిన కొత్తలో ఎంతో ఆందంగా ఉండేదనీ, నగర పాలక అధికారులు నిర్వహణలో నిర్లక్ష్యంతో ఇప్పుడు దుమ్ముధూళితో అలంకార ప్రాయంగా మారిపోయిందంటున్నారు. ఈవిషయమై వెంటనే నగర పాలక సంస్థ కమిషనర్ శ్రీకాంత్ దృష్టికి తీసుకవచ్చారు. అలాగే ప్రక్క డివిజన్ తిలక్‌నగర్ సెంటర్‌లో నిర్మించిన జంక్షన్ చుట్టూ పశువులు తిష్టవేసి అక్కడ జంక్షన్ ఉందన్న విషయాన్నే జనం మరిచిపోయేలా ఉండటంను చూసి ఆవేదన వ్యక్తం చేశారు. నగర పాలక కమిషనర్ స్పందించి నగరంలోని ఈ జంక్షన్‌లకు పూర్వ కళ తీసుకవచ్చేలా నిర్వహణ చర్యలు చేపట్టాలని కోరారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆడబిడ్డల పెళ్లికి సాయం

రామగిరి, ఏప్రిల్ 26: కల్వచర్లలో నిరుపేద కుటుంబానికి చెందిన కంది సారయ్య–నాగమణి దంపతుల కూతురు హర్షిత వివాహం, ఇరుగురాళ్ల రాజేశ్వర్ –శంకర్‌ల కూతురు లక్ష్మి వివాహం వేర్వేరుగా శుక్రవారం జరిపించారు. ఇరు కుటుంబాల ఆర్థిక పరిస్థితిని మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణారెడ్డి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి లయన్స్‌క్లబ్ సభ్యులతో మాట్లాడి వారి సహకారంతో ఇద్దరికి నగదు, పట్టుచీరలను వేర్వేరుగా అందజేశారు. డాక్టర్ శరణ్య మారుతి పట్టుచీరలు, గంట వెంకటరమణారెడ్డి రూ.2వేలు, రమ్య శ్రీధర్‌రెడ్డి రూ.2వేలు, మొలుమూరి శ్రీనివాస్ రూ.వెయ్యి, పున్నం మధుకర్ రెడ్డి రూ.వెయ్యి, అబ్బు కేశవరెడ్డి రూ.వెయ్యి, సురేశ్‌బాబు రూ.వెయ్యి, సత్యరెడ్డి, దొడ్ల శ్రీనివాస్, కాటం సత్యం, సత్యనారాయణలు కలిపి రూ.3వేలు అందజేశారు. క్లబ్ డైరెక్టర్ డా.శరణ్య, తీగల శ్రీధర్, దొడ్ల శ్రీనివాస్, దొంతులసురేశ్, కంది సతీశ్ కంది రమేశ్, సారయ్య, సంతోష్ పాల్గొన్నారు.

స్వర్ణకార సంఘం అధ్యక్షుడిగా కొండపర్తి

కోల్‌సిటీ, ఏప్రిల్ 26: రామగుండం కార్పొరేషన్ ఏరియా స్వర్ణకార సహకార సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. గోదావరిఖనిలోని ఒక ఫంక్షన్ హాల్‌లో ఎన్నికలు నిర్వ హించారు. కొండపర్తి నరహరికి 235 ఓట్లు పోలయ్యాయి. దీనితో నరహరిని అధ్యక్ష పదవికి ఎంపిక చేస్తూ జిల్లా అధ్యక్షుడు రంగు శ్రీనివాస్ ప్రకటించారు. సంఘం సభ్యులు సన్మానించి అభినందనలు తెలిపారు.

తెలంగాణ ప్రాజెక్టులో ఎన్టీపీసీ ఈడీతో కలిసి పర్యటిస్తున్న ఎన్‌పీడీసీఎల్ సీఎండీ

ఎన్టీపీసీలో ఎన్పీడీసీఎల్ సీఎండీ పర్యటన

జ్యోతినగర్, ఏప్రిల్ 26: రామగుండం ఎన్టీపీసీలో రాష్ట్ర ఎన్‌పీడీసీఎల్ సీఎండీ కే వరుణ్‌రెడ్డి శుక్రవారం పర్యటించారు. ఎన్టీపీసీ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కేధార్ రంజన్‌పాండుతో కలిసి విస్తృతంగా ప్రాజెక్టులను సందర్శించారు. ఎన్టీపీసీ రిజర్వాయర్‌లోని 100 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంటులో బోటుతో ప్రయాణించి సోలార్ విద్యుదుత్పత్తి నమోదు పనితీరును అడిగి తెలుసుకున్నారు. సోలార్ ప్లాంటు నిర్మాణాన్ని ప్రశంసించారు. అనంతరం సీఎండీ తెలంగాణ థర్మల్ పవర్ స్టేషన్ సందర్శనతో కంట్రోల్ గది, యూనిట్ 1 బాయిలర్‌ను సందర్శించగా, ఆపరేషన్ అండ్ మెయింటెన్సీ బృందం ప్లాంటు విద్యుదుత్పత్తి పక్రియ, సూపర్ క్రిటికల్ టెక్నాలజీ ప్రాధాన్యతను సీఎండీకి వివరించారు. అనంతరం టౌన్‌షిప్‌లోని వీఐపీ గెస్ట్ హౌజ్ ఆవరణలో సీఎండీ మొక్కనాటి నీరు పోశారు. ఈ పర్యటనలోఎన్టీపీసీ ఈడీతో పాటు జీఎంలు ఉన్నారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 26: నేరాల నియంత్రణకు చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపనున్నట్లు రామగుండం పోలీసు కమిషనర్ ఎం శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. నేర నియయంత్రణకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారు తమ నేర ప్రవృత్తిని వీడాలన్నారు. కమిషనరేట్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, రేషన్ బియ్యం, ఇసుక అక్రమ రవాణా, పేకాట, కోడిపందాలు ఆడేవారిపై, గుడుంబా తయారీ, అక్రమ రవాణా, అనుమతులు లేని ఫైనాన్స్, చిట్ ఫండ్స్, భూ కబ్జాలకు పాల్పడడం, అనుమతి లేనిలే అవుట్ వెంచర్స్ నిర్మాణం, ఇతర చట్ట వ్యతిరేక చర్యలపై పూర్తి నిఘాతో కఠినంగా వ్యవహరించనున్నట్లు తెలిపారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించకుండా చర్యలు తీసుకుంటామన్నారు. పీడీ యాక్ట్ అమలుకు కమిషనరేట్ పరిధిలో చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడే కొంతమంది వ్యక్తుల జాబితా సిద్ధం చేశామన్నారు. గత ఫిబ్రవరి 14 నుంచి ఇప్పటి వరకు కమిషనరేట్ పరిధిలో నమోదు అయిన గంజాయి, పీడీఎస్‌రైస్ కేసులు, ఫైనాన్స్, లిక్కర్ కేసులు, పేకాట, అక్రమ ఇసుక రవాణా, నకిలీ విత్తనాల కేసులు,డీజిల్ దొంగతనం, కోడిపందెం కేసుల వివరాలను వెల్లడించారు.

రైతులకు ఇబ్బందుల్లేకుండా చూడాలి

ఓదెల, ఏప్రిల్ 26: ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఏమాత్రం ఇబ్బందులు కలుగకుండా చూడాలని అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్ కోరారు. కొలనూర్‌లో సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. ఇక్కడ రైతులు, నిర్వహకులతో కోనుగోళ్లు జరుగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. తహసీల్దార్ యాకన్న, ఏపీఎం లతామంగేశ్వరి, వీవోఏలు ఉన్నారు.

కాల్వశ్రీరాంపూర్ : ధాన్యాన్ని పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్

కాల్వశ్రీరాంపూర్, ఏప్రిల్26: కాల్వశ్రీరాంపూర్, మొట్లపల్లి లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌లాల్ పరిశీలించారు. నాణ్యతా ప్రమాణాల ప్రకారం తేమ శాతాన్ని బట్టి ధాన్యం తూకాలు వేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా సమస్యలుంటే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో డీఎం శ్రీకాంత్, డీటీసీఎస్ శంకర్, తహసీల్దార్ జాహెద్‌పాషా, ఆర్ఐ ఉదయశ్రీ, ఏపీఎం కనుకయ్య, సహకార సంఘం సీఈవో కోలేటి శ్రీనివాస్ ఉన్నారు.

విస్తృతంగా తనిఖీలు

పెద్దపల్లి, ఏప్రిల్26: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంగా జిల్లా పరిధిలో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ శుక్రవారం తెలిపారు. జిల్లా పరిధిలో తనిఖీలలో ఇప్పటి వరకు రూ. 19, 78, 130 జప్తు చేయగా, సంబంధిత వ్యక్తులు సమర్పించిన ఆధారాలను తనిఖీ చేసిన జిల్లా గ్రీవెన్స్ కమిటీ రూ. 7, 45, 500 విడుదల చేసినట్లు వెల్లడించారు. సరైన ఆధారాలు సమర్పించినందున రూ. 12 ,32, 630 నగదు విడుదల చేయలేదని తెలిపారు. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై వచ్చే ఫిర్యాదులకు ఎప్పటి కప్పుడు స్పందిస్తున్నామని,1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా 86, సీ విజిల్ యాప్ ద్వారా 17 ఫిర్యాదులు రాగా, పరిష్కరించామని తెలిపారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

పెద్దపల్లి, ఏప్రిల్26: పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని పలు పోలింగ్ కేంద్రాలను సాధారణ ఎన్నికల పరిశీలకుడు రావీష్ గుప్తా పరిశీలించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్, ఇండియన్ మిషన్ హైస్కూల్‌లోని పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించి, పోలింగ్ రోజు ఓటర్లకు కలిపించే సదుపాయాలను పరిశీలించారు. తాగు నీరు అందుబాటు లో ఉంచాలని, విద్యుత్తు సరఫరా అంతరాయం లేకుండా చూసుకోవాలని సూచిం చారు. ఆయ న వెంట పెద్దపల్లి ఆర్డీవో, సహాయ ఎన్నికల అధికారి బీ గంగయ్య , పెద్దపల్లి తహసీల్దార్ రాజ్ కుమార్, డీటీ విజయ్ ఉన్నారు.

సుల్తానాబాద్, ఏప్రిల్ 26 : సుల్తానాబాద్‌లోని పలు పోలింగ్ కేంద్రాలను ఎలక్షన్ అబ్జర్వర్ రావిష్ గుప్తా పరిశీలించారు. ఎలక్షన్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి , తహసీల్దారు,ఎస్,సిఐ,బిఎల్‌వోలు పాల్గొన్నారు

జడ్జీల బదిలీలు

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 26: జిల్లాలో పనిచేస్తున్న పలువురు జూనియర్ సివిల్ జడ్జీలను బదిలీ చేస్తూ గురువారం రాత్రి హైకోర్టు రిజిస్ట్రా(విజిలెన్స్) ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 21 మందిని రాష్ట్రవ్యాప్తంగా బదిలీ చేయగా వీరిలో గోదావరిఖనిలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జీ కోర్టుకు రంగారెడ్డి ఎక్సైజ్ కోర్టు జడ్జి ఎన్ మంజులను నియమించారు. గోదావరిఖని ఒకటో అదనపు న్యాయమూర్తిగా ఆర్ స్వారికను నియమించారు. ఇక్కడ ఉన్న దుర్గం గణేశ్‌ను సల్తానాబాద్ మున్సిఫ్ మేజిస్ట్రేట్‌గా బదిలీ చేయగా సుల్తానాబాద్ జడ్జి జీఎస్ఎల్ ప్రియాంకను కూకట్‌పల్లికి బదిలీ చేశారు.

న్యాయవాదుల పాత్ర కీలకం

న్యాయాన్ని కాపాడడంలో న్యాయవాదుల పాత్ర కీలకమని గోదావరిఖని సీనియర్ సివిల్ జడ్జి ఆర్ రాజ్‌కుమార్ అన్నారు. ఇటీవల సికింద్రాబాద్‌కు రాజ్‌కుమార్ బదిలీని చేయగా, గురువారం రాత్రి ఆదనపు జిల్లా న్యాయస్థానం ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడారు. రానున్న రోజుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రతి న్యాయవాది పెంపొందించుకోవాలన్నారు. 16 నెలల పాటు సహకారంతో అందించిన న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రాజ్‌కుమార్‌ను బార్ అసోసియేషన్ ఘనంగా సన్మానించి జ్ఞాపిక అందజేశారు. ఇక్కడ గోదావరిఖని రెండో ఆదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ వెంకటేశ్ దుర్వ, ఏజీపీ మేడ చక్రపాణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తైటం సతీశ్, ప్రధానకార్యదర్శి జవ్వాజి శ్రీనివాస్, కమిటీ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది ఉన్నారు.

ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలి

జూలపల్లి, ఏప్రిల్ 26 : ఎండ తీవ్రత దృష్ట్యా తాగునీటి